క్లుప్తంగా

జిల్లా కమిటీ ఎన్నిక

ములుగు: అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్(ఐహెచ్ఆర్‌సీ)జిల్లా కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న బుధవారం ప్రకటించారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా భూక్య సునీల్, కార్యదర్శులుగా కుదురుపాక రాజేష్, బానోత్ జవహర్‌లాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా జానంపట్ల జయరాజ్, కంచర్ల రాజు, కన్వీనర్‌గా తిప్పనపల్లి రాజు, కో కన్వీనర్‌గా రుద్రబోయిన మల్లేష్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కనకం సంజీవ, జిల్లా లీగల్ టీం అడ్వైజర్ కన్నోజు సునీల్ కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బాధితులకు అండగా భరోసా కేంద్రం

ములుగు: మహిళల భద్రతకు ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం బాధితులకు అండగా ఉంటుందని భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఎస్సై శ్రవంతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం తరుపున మానసిక చికిత్స, కౌన్సిలింగ్, మెడికల్, లీగల్, ప్రాసిక్యూషన్ సేవలను అందిస్తున్నామన్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎదుర్కొంటున్న పలు వేధింపులకు సాయం అందించడమే లక్ష్యంగా వన్‌స్టాప్ సొల్యూషన్‌గా పనిచేస్తున్నాయని అన్నారు. ఎస్పీ డాక్టర్ శబరీశ్, డీసీఆర్బీ డీఎస్పీ కిషోర్ ఆదేశాల మేరకు ఇటీవల వెంకటాపురం(ఎం), మంగపేట, వెంకటాపురం(కె) పోలీస్ స్టేషన్‌ల పరిధిలో జరిగిన పలు సంఘటనల్లో బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందిచామని తెలిపారు. భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ హోం విజిట్స్ చేస్తుందని పేర్కొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం



వెంకటాపురం(ఎం): అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని రామప్ప ఆలయంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను రామప్ప గార్డెన్‌లో కేంద్ర పురావస్తుశాఖ అధికారులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నవీన్‌కుమార్, మల్లేష్, కోఆర్డినేటర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం



వాజేడు: నాలుగు మండలాల స్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరి దామోదర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మండలంలోని ఘణపురం గ్రామంలో వాజేడు, వెంకటాపురం(కె), ఏటూరునాగారం , కన్నాయిగూడెం మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సదర్భంగా దామోదర్ మాట్లాడుతూ.. ప్రతీ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రవీన్, శాంత కుమారి, కృష్ణబాబు, పవన్, బాబు, అర్జున్, శివ, నర్సింహమూర్తి ఉన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

రేగొండ: కోటంచ జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని డీఎల్పీఓ వీరభద్రం అధికారులకు సూచించారు. మండలంలోని కోటంచలో జాతర కోసం చేస్తున్న ఏర్పాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. జాతరకు వచ్చే దారిలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, పొదలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డుతో ఇక్కట్లు



చల్వాయి డంపింగ్ యార్డు నుంచి వస్తున్న పొగ



దారి పక్కనే ఉన్న డంపింగ్ యార్డు

చల్వాయి గ్రామ సమీపంలోనే ఏర్పాటు

- కాల్చినప్పుడు వచ్చే పొగతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- గట్టిగా గాలి వస్తే ఇళ్లలోకి వస్తున్న చెత్త
- ఇక్కడి నుంచి మార్చాలని గ్రామస్తుల డిమాండ్

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయిలో గ్రామ సమీపంలోనే డంపింగ్ యార్డు ఏర్పాటు చేశారు. నిర్వహణ సరిగా లేకపోవడంతో అధ్వానంగా తయారైంది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఎరువులను తయారీ చేయాల్సి ఉండగా నిప్పు పెట్టి కాల్చుతున్నారు. దీని నుంచి వచ్చే పొగ పక్కనే ఉన్న నివాస ప్రాంతానికి వ్యాపిస్తోంది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. పొగతో వ్యాధుల బారిన పడి ఆస్పత్రుల పాలు అవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. అంతే కాకుండా గట్టిగా గాలి వస్తే చెత్త మొత్తం సమీపంలోని ఇళ్లల్లోకి వెళ్తుంది. ఈ డంపింగ్ యార్డు నుంచి వచ్చే దుర్వాసనను గ్రామస్తులు భరించలేకపోతున్నారు. రైతులు నిత్యం నడిచే మార్గంలోనే ఉండడంతో వారి బాధలు వర్ణాతీతం. రోడ్డు మార్గం మీదనే చెత్తాచెదరం ఉటుండడంతో నడిచి వెళ్లలేని పరిస్థితి. పగిలిన సీసా ముక్కలు కాళ్లకు గుచ్చుకొని గాయాలవుతున్నాయని రైతులు తెలుపుతున్నారు. ప్రతీ రోజు నరకం అనుభవిస్తున్నామని డంపింగ్ యార్డును ఇక్కడి నుంచి గ్రామానికి దూరంగా తరలించాలని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికే అధికారులకు చాలా సార్లు చెప్పామని పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన నాయకులు, అధికారులు తొందరగా స్పందించి తమ ఆరోగ్యం కాపాడాలని కోరుకుంటున్నారు.

ఇక్కడి నుంచి తరలించండి..



“ డంపింగ్ యార్డుతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామ సమీపంలోనే ఉండడంతో అనారోగ్యాల పాలు అవుతున్నాం. డంపింగ్ యార్డును అధికారులు ఇక్కడి నుంచి వేరే చోటుకు తరలించాలి. త్వరగా మార్చి తమ ప్రాణాలను కాపాడండి.

- గజ్జెల రంజిత్, చల్వాయి

అధికారులకు తెలిపాం..



డంపింగ్ యార్డు కోసం 20 గుంటలు స్థలం ఇవ్వడంతో సరిపోవడం లేదు. స్థలం పెంచడంతో పాటు రోడ్డుకు దూరంగా ఉండే విధంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు లేటర్ పెట్టాం. డంపింగ్ యార్డులోని చెత్తకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెడుతున్నారు. వారిని గుర్తించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటాం.

- చంచు భారతి, జీపీ కార్యదర్శి

పస్రాలో బస్‌షెల్టర్ నిర్మించాలి



ఆందోళన చేస్తున్న నాయకులు

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిట్టిబాబు

గోవిందరావుపేట: పస్రా గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పోదిళ్ల చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని పస్రా గ్రామంలో బుధవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పస్రా గ్రామం 50 గ్రామాలకు కేంద్రంగా ఉంటుందని, మారుమూల గ్రామాల ప్రజలకు బస్‌షెల్టర్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రయాణికులు ఎండకు, వానకు రోడ్డుపై గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని వాపోయారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క చొరవ తీసుకొని బస్‌షెల్టర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. నాయకులు తీగల ఆదిరెడ్డి, కదారి నాగరాజు, అంబాల మురళి, సూర్యనారాయణ, అరుణ్, జీవన్, కవిత, రాజేశ్వరీ, రమేశ్, సువర్ణ, శ్రీనివాస్, సుష్మ, స్రవంతి, అచ్చమ్మ, కైక, ఉదయ్, ప్రేమ్, ప్రభాకర్, మొగిళితో పాటు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అక్రమ రవాణాపై విచారణ



వంటగదిని పరిశీలిస్తున్న అధికారులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం పంచాయతీ చిరుతపల్లి బాలిక ఆశ్రమ పాఠశాలలో బియ్యం అక్రమ రవాణాపై అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. ఏటీడబ్ల్యూఓ క్షేత్రయ్య ఆధ్వర్యంలో చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. స్టాక్ రూమ్‌లో ఉన్న బియ్యం నిల్వలను, రికార్డులను పరిశీలించారు. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.

వైద్యశిబిరాలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆలుబాక, నూగూరు గ్రామాల్లో బుధవారం ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని 24 మంది గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం వారి వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్యాధికారి స్నేహరెడ్డి, సత్యనారాయణ, సిబ్బంది యాకలక్ష్మి, రామకృష్ణ ఉన్నారు.

మహిళా సాధికారతతోనే దేశపురోగతి

ములుగు: మహిళా సాధికారతతోనే దేశపురోగతి సాధ్యం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొప్పుల మల్లేశం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కళాశాల మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ తేజోలత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్యాంగం మహిళలకు కల్పించిన సమానత్వం, న్యాయం వంటివి సంపూర్ణంగా అందినప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అయినట్లుగా భావించాలని అన్నారు. అనంతరం తేజోలత మాట్లాడుతూ.. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. రాణిరుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయి, ఇందిరాగాంధీ వంటి గొప్ప మహిళల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల మహిళా అధ్యాపకులు, సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాలయ్య, విజిత, శిరీష, కవిత, భాస్కర్, సరిత, సోమన్న, నాగమణి, జగదీష్, అనిల్‌కుమార్, శంకర్, ఉదయశ్రీ, మహ్మద్‌మౌలానా, రమేశ్, అనిత, లక్ష్మి, షరీఫా పాల్గొన్నారు.

అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు

ఏటూరునాగారం: మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని ఆదివాసీ మహిళ సంఘం రాష్ట్ర నాయకురాలు వట్టం సుభద్ర అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొమురం భీం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. డీకే అరుణ పార్లమెంట్ సాక్షిగా మైదాన ప్రాంత కర్ణాటక రాష్ట్రంలో కులాలను తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల వాల్మీకి బోయ సంపన్న గిరిజనేతర కులాలను షెడ్యూల్ తెగలలో కలుపాలని మాట్లాడటం ఆదివాసీ సమాజానికి చాలా బాధకరంగా ఉందన్నారు. ఈ మాటలను వెనక్కు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సనప లలిత, పద్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుభద్ర

ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అప్పలనాయుడు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆదర్శ గ్రామమైన రాచపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం మండల ప్రత్యేక అధికారి అప్పల నాయుడు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని లక్ష్మినగరం బాలుర ఆశ్రమ పాఠశాల, చిరుతపల్లి-1 బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఆయన వెంట ఎంపీఓ హనుమంతరావు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కాటారం: ఉపాధ్యాయులతో విద్యార్థులు



మొగుళ్లపల్లి: ముల్కలపల్లిలో..

కాటారం: మహాముత్తారం మండలం కొర్లకుంట ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ కృష్ణమోహన్, మీన సతీశ్‌కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని ముల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు సాదు శ్రీమంజరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. డీఈఓగా గాదం వివేక్, ఎంఈఓగా ఇరుప రోహన్, ప్రధానోపాధ్యాయుడిగా ఐశ్వర్‌సాయి, ఉపాధ్యాయులుగా గాదం అభినవ్, అక్షయ, శ్రీనిధి వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూటి రాము, ఎలకంటి శ్రీమతి, అనుసమ్మ, మీనా, సృజన పాల్గొన్నారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఎస్సీ కాలనీలోని ఓ ఇంట్లోకి లారీ దూసుకెళ్లింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళేశ్వరం వైపు నుంచి మహారాష్ట్రకు వెళ్తున్న ఖాళీ లారీ ఎస్సీ కాలనీలో లేతకరి సుక్కమ్మ అనే మహిళ ఇంట్లోకి దూసుకెళ్లింది. లారీ డ్రైవర్ మద్యం మత్తులో అజాగ్రత్తతో అతి వేగంగా డ్రైవింగ్ చేయడంతో లారీ దూసుకుపోయినట్లు సమాచారం. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇంటి గోడకూలి ఇంట్లోని వస్తువులు ధ్వంసం అయ్యాయి. లారీ ముందుభాగం నుజ్జునుజ్జయింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అనంతరం లారీని జేసీబీ సాయంతో పక్కకు జరిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

- వైద్యుడు ప్రణీత్‌కుమార్



అవగాహన కల్పిస్తున్న వైద్యులు ప్రణీత్‌కుమార్

ఏటూరునాగారం: వేసవి కాలంలో ప్రజలు, వృద్ధలు, మహిళలు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని కొండాయి ఆస్పత్రి వైద్యుడు ప్రణీత్‌కుమార్ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని కొండాయి, గొత్తికోయగూడెంల్లో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వడదెబ్బ తగలకుండా ముందస్తుగా ఎండ కాకముందే పనులు ముగించుకోవాలన్నారు. మజ్జిగా, కొబ్బరిబొండాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. అలాగే గొత్తికోయగూడెంలో ఉన్న గర్భిణులు, బాలింతలకు పరీక్షలు నిర్వహించి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, ఆశకార్యకర్తలు లక్ష్మీ, జ్యోతి పాల్గొన్నారు.

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

వాజేడు: మండల పరిధిలోని పేరూరు వైద్య, ఆరోగ్య సిబ్బంది బుధవారం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పేరూరు వైద్యాధికారి రాహిల్ ఆధ్వర్యంలో సిబ్బంది మిర్చి తోటల్లోకి, కల్లాల్లోకి వెళ్లి స్థానిక, వలస కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. వేసవిలో ఎండబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ, తిరుపతి, శ్రీను ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలి



సమ్మె నోటీస్ అందిస్తున్న నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది

ములుగు: ఐసీడీఎస్‌లను, అంగన్‌వాడీ సెంటర్లను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ దావూద్, రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఐసీడీఎస్‌లకు అధిక నిధులు కేటాయించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న 48 గంటల నిరసన, ధర్నా కార్యక్రమ నోటీసును బుధవారం కలెక్టరేట్ కార్యాలయ ఏఓ అల్లం రాజ్‌కుమార్, సంక్షేమ శాఖ కార్యాలయ అధికారి శంకర్‌కు అందించారు. ఈ సందర్భంగా దావూద్, రాజేందర్ మాట్లాడుతూ.. 50 సంవత్సరాలుగా ఆదరణ పొందుతున్న ఐసీడీఎస్ కేంద్రాలను బలోపేతం చేయాల్సిందిపోయి నూతన పథకాల పేరుతో నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల ఒకటో తేదీన అంగన్‌వాడీలకు వేతనాలు అందించాలని అన్నారు. మినీ టీచర్ నుంచి మెయిన్ టీచర్‌గా పదోన్నతి పొందిన వారికి పెరిగిన వేతనాలతో పాటు 11 నెలల ఏరియర్స్ అందించాలని అన్నారు. మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కురెందుల సమ్మక్క, నాయకులు పద్మారాణి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సరిత, దీప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న చాంద్‌పాషా

ములుగు రూరల్ : మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్‌పాషా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ ముసక రమేష్, అజ్జు, గ్రామకమిటీ అధ్యక్షుడు ప్రదీప్, సంపత్‌రావు, ఐలుమల్లు, చంద్రమౌళి, ఐలయ్య, సుధాకర్, రవి, రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో విభిన్న సంస్కృతులు



హరియాణా సంప్రదాయ దుస్తులతో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఏటూరునాగారం: మనదేశం విభిన్నమైన సంస్కృతులు కలిగిన దేశమని ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు అన్నారు. ఏక్‌భారత్, శ్రేష్ఠ భారత్‌లో భాగంగా హర్యాన కల్చరల్ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పంచలు, తలపాగ ధరించడంతోపాటు విద్యార్థులు కూడా రకరకాల దుస్తులను ధరించి అలరించారు. విద్యార్థులు నృత్యాలు చేశారు. హరియాణా సంప్రదాయాలు, కట్టుబాట్లను గుర్తు చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



ఎల్‌ఓసీ ఇస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చిట్యాల: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గోపగాని వెంకటేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ ఆస్పత్రి, సెక్రటేరియట్ అధికారులతో మాట్లాడి గంటల వ్యవధిలోనే రూ.1,30,000ల విలువైన ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం సాయంత్రం సెక్రటేరియట్‌లో అందించారు.